Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 70 | Tuesday 11.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 70 | ఆదివారం 11. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

జగన్ పిటిషన్ పై...

## విచారణ వాయిదా

సమయం కోరిన విజయమ్మ, షర్మిల...



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** సరస్వతి పవర్ కంపెనీలో తన పేరు మీద, తన భార్య భారతి, క్లాసిక్ రియాలిటీ పేరు మీద ఉన్న షేర్లను తన తల్లి విజయమ్మ, సోదరి షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని వైసీపీ అధినేత జగన్ ఎన్సీఎల్టీ (నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్)లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఎన్సీఎల్టీలో గత ఏడాది ఈ పిటిషన్ జగన్ వేశారు. ఈ పిటిషన్ ను ఈరోజు ఎన్సీఎల్టీ విచారించింది. అయితే కౌంటర్ దాఖలు చేయడనికి తమకు సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది ట్రైబ్యునల్ ను కోరారు. దీంతో తదుపరి విచారణను మార్చి 6కి ట్రైబ్యునల్ వాయిదా వేసింది. పిటిషన్ వివరాల్లోకి మిగతా 2 లో

హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు...


# చేయూతనివ్వాలి

బ్యాంకర్లతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం... కీలక అంశాలపై చర్చ

అమరావతిలో ఎస్ఎల్బీసీ సమావేశం - హాజరైన బ్యాంకర్లు, మంత్రులు, ఉన్నతాధికారులు

బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలన్న చంద్రబాబు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఎస్ఎల్బీసీ సమావేశం నిర్వహించారు. బ్యాంకర్లతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్-2047, పీ4 పాలసీ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక భరోసా, ప్రాథమిక రంగానికి రుణాలు, డ్వాక్రా రుణాలు, ముద్ర రుణాలు, పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా, టిడ్కో ఇళ్లు, రూరల్ ప్రాంతాల్లోబ్యాంకింగ్ నెట్ వర్క్ విస్తరణ తదితర అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు మిగతా 2 లో



జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే...

## బాగుంటుంది

: అయ్యన్నపాత్రుడు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ముందు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ ఇవాళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయని విమర్శించారు. అసెంబ్లీలో చంద్రబాబుకు ఎంత సమయం ఇస్తారో, తనకూ అంత సమయం ఇవ్వాలని జగన్ అడుగుతున్నారని వెల్లడించారు. అసలు జగన్ కు ప్రతిపక్ష నేత హోదాయే లేదు... ఆ హోదాకు తగిన సంఖ్యాబలం వైసీపీకి లేదు అని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి మిగతా 2 లో

దేశంలోనే అతి పెద్ద స్కామ్...

## మార్గదర్శి స్కామ్

: మిథున్ రెడ్డి




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మార్గదర్శి చిట్ ఫండ్స్ పై చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో జరిగిన స్కామ్ లలో మార్గదర్శి స్కామ్ అతి పెద్దదని చెప్పారు. లోక్ సభలో బడ్జెట్ పై చర్చలో భాగంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంత పెద్ద స్కామ్ జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మిథున్ రెడ్డి అన్నారు. మార్గదర్శి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రూ. 2,600 కోట్లు డిపాజిట్లుగా సేకరిస్తే... ఈడీ ఏం చేస్తోందని మిగతా 2 లో

విద్యార్థుల్లో...

## భయాన్ని పోగొట్టాలి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ



న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా ప్రత్యేకంగా పరీక్షపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెసిలిందే. ఈఏడాది కూడా 8వ ఎడిషన్ పరీక్షా పే మిగతా 2 లో

ప్రజల గుండెల్లో రంగా సేవలు...

# చిరస్మరణీయం

పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి మోహన రంగా పేరు పెట్టాలని విజ్ఞప్తి

సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ..

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం మిగతా 2 లో



ఒక్కో రైతుకు ప్రభుత్వం...

# రూ. 17,500 బాకీ ఉంది..

ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

నారాయణపేట జిల్లా, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

**పభుత్వం బాకీ..** మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది మిగతా 2 లో



దురదృష్టకరమైన ఘటన...

# అర్చకుడిపై దాడి..

పవన్ కల్యాణ్ సీరియస్

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** చిలుకూరు లోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- మిగతా 2 లో



# సంపాదకీయం

## ఇక దేశంలో బీజేపీయేనా..?

దేశంలో ఇక వేరే పార్టీలు పోటీ చేయడం అనవసరం. ఎందుకంటే.. మోదీ దెబ్బకు దేశమంతా కమలం పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఎందుకు వస్తుంది? ఎలా వస్తుంది? అన్నది పక్కన పెడితే ఇక ఏ ఎన్నికలు జరిగాన మోదీ ముందు ఇతర పార్టీలు మోకరిల్లించాల్సిందే. అనేక విషయాలు బీజేపీ విజయానికి పనిచేస్తాయి. అది బయటకు చెప్పలేనివి కొన్ని అయితే.. మోదీ ఇమేజ్.. పరిపాలన మరికొన్ని కమలం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. వరసగా కొన్ని దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉంటున్న రాష్ట్రాల్లో సయితం బీజేపీ తన హవాను కొనసాగిస్తుంది. ఒక్కటి కాదు. రెండు కాదు దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడనుంది. ఇక ఇతర పార్టీలు.. అంటే ప్రాంతీయ పార్టీలు కూడా తాము తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీకి తలవంచక తప్పదు. ఒకప్పుడు ఉత్తర భారతానికే పరిమితమయిన బీజేపీ ఇప్పుడు దక్షణాదిన కూడా విస్తరించింది. హర్యానా, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో అధికారంలోకి వచ్చింది. బలహీనంగా ఉన్నచోట్ల పొత్తులతోనూ, బలమైన చోట ఒంటరిగా పోటీ చేస్తూ బీజేపీ స్వీప్ చేసేస్తుంది. ఇక తెలంగాణ, తమిళనాడుపై తర్వాత కమలనాధుల కన్ను పడుతుందని చెప్పాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఒడిశాలో కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీ అధికారంలోకి రాలేదు. అక్కడ నవీన్ పట్నాయక్ పాతుకుపోయినా 2024 ఎన్నికల్లో మాత్రం ఆయనను ఓడించి ఒడిశా గద్దెనెక్కింది,ఈవీఎంల పై నెపం మోపినా వేస్ట్. ఎందుకంటే మోదీ చరిష్మా బలంగా పనిచేస్తుందని భావించడమే. ఒక రాష్ట్రంలో గెలుపు సాధించాలంటే కొన్నేళ్ల పాటు అక్కడ బీజేపీ ఫోకస్ చేస్తుంది. అక్కడ ప్రత్యర్థులను తనకున్న బలంతో అణిచివేయడం ప్రారంభిస్తుంది. ముందు జనం మైండ్ సెట్ చేస్తుంది. తర్వాత ఎన్నికల సమయానికి తాను ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనం కావడంతో రాష్ట్రాల్లో కూడా బీజేపీ తమ రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్మే పరిస్థితికి వచ్చింది. అందుకే ఇక దేశంలో ఇక ఏ పార్టీలూ మిగలవు. ఒకటే మిగిలే అవకాశాలున్నాయని విశ్లేషకులు సయితం అంటున్నారు. ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీ ముందు మోకరిల్లడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి. అందుకే ఎన్నికల్లో ప్రత్యర్థులు గెలిస్తేనే జనం ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ వ్యతిరేకత, పాలనా అలసత్వం, బీజేపీ అలుపులేని పోరాటం ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాయి.దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్న తర్వాత, ప్రజల్లో ఆప్ మీద ఆకర్షణ తగ్గిపోయింది. ప్రత్యేకంగా మధ్య తరగతి వర్గాలలో అవినీతి వ్యతిరేక పోరాట యోధుడిగా కేజ్రీవాల్‌కున్న ప్రతిష్ఠ మసకబారింది. ఒకప్పుడు మధ్య తరగతి ప్రజల నాయకత్వంలో మొదలైన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన చాంపియన్. అదే ఆయన స్థాపించిన పార్టీని పేదల్లోకి తీసుకెళ్లింది. అయితే పేదలు, కార్మిక వర్గం ఆయనను ఎప్పుడు వదిలేసిందో స్పష్టంగా తెలియదు.అవినీతి ఆరోపణలు, కీలక నేతలు జైలుకు వెళ్లడం, కేజ్రీవాల్ అరెస్ట్ లాంటివి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచారాన్ని దెబ్బ తీశాయి. ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా తర్వాత ఏర్పడిన శూన్యతను బీజేపీ చాలా త్వరగా తనకు అనుకూలంగా మలుచుకోగలిగింది.భారతీయ జనతాపార్టీకి ఉన్న విస్తృత వనరులు, ప్రభావ వంతమైన ఎన్నికల యంత్రాంగం, డబుల్ ఇంజిన్ అనే ప్రచారాస్త్రంలాంటివి ఢిల్లీ ప్రజలను ఆకర్షించాయి.బీజేపీకి ఇది చరిత్రాత్మక విజయం. 30 ఏళ్లలో బీజేపీ ఇన్ని సీట్లు సాధించడం ఇదే తొలిసారి. మార్పు అనే ఆ పార్టీ సందేశం ప్రజల్లో భావోద్వేగాన్ని రాజేసింది. బీజేపీకున్న రాజకీయ ఆర్థిక బలం ఈ భావోద్వేగానికి కలగలసి విజయాన్ని తీసుకువచ్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40 ఏళ్లు దేశంలో ఏకచత్రాధిపత్యం సాగించింది కాంగ్రెస్ పార్టీ. కేంద్రంలోనూ, రాష్ట్రాలోలనూ ఆ పార్టీనే అధికారంలో ఉండేది. అయితే ఎప్పుడూ కాంగ్రెస్ తమది డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకోలేదు. ఎందుకంటే అప్పుడు ప్రత్యర్థి పార్టీలు కూడా బలంగా లేవు. నాడు కాంగ్రెస్‌కు రాజకీయ, సామాజిక సమీకరణలు సహకరించాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బీజేపీ క్రమంగా పుంజుకుని.. కాషాయ భారతంగా మారిపోయింది. వరుసగా రాష్ట్రాలు బీజేపీ ఖాతాలో చేరుతున్నాయి.దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. అందులో 20 రాష్ట్రాల్లో సొంతంగా లేదా మిత్ర పక్షాలతో కలిపి బీజేపీ అధికారంలో ఉంది. ఉత్తరాదితోపాటు పశ్చిమ, మధ్య భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లోనూ హవా చాటుకుంది. ఇక దక్షిణాన చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో బలమైన ప్రతిపక్షంగా ఉంది. కర్ణాటకలో అధికాం చేపట్టింది. మరో చాన్స కోసం ఎదురు చూస్తోంది. కేరళ, తమిళనాడుమాత్రం బీజేపీకి చిక్కడం లేదు. ఇక విపక్షాలను చూస్తే కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే అధికారంలో ఉంది. కేరళలో వామపక్ష పార్టీలు, తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాళ్‌లో తృణమూల్ కాంగ్రెస్, పంజాబ్లో ఆప్ అధికారంలో ఉన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి వచ్చింది. అంటే ప్రత్యర్థి పార్టీలన్నీ కలిసి కూడా 8 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి.ఇక మిగిలిన ఎనిమిది రాష్ట్రాల్లోని పశ్చిమబెంగాల్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌పై బీజేపీ కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రాలను కూడా తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇందుకు ఇప్పటికే ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. తర్వాత మిగిలిన నాలుగు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. మొత్తంగా బీజేపీ దూకుడు చూస్తుంటే దేశం మొత్తం కాషాయ మయం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈమేరకు విస్తరణకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇక విపక్షాల అనైక్యత బీజేపీకి కలిసి వస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఇతర ఫ్రంటులను కూల్చేది. లేదంటే తమ చెప్పు చేతల్లో పెట్టుకునేది. ఇప్పుడు బీజేపీ ఎన్డీఏ యేతర రాష్ట్రాలను ఇలాగే కబ్జా చేస్తోంది

## ప్రజల గుండెల్లో రంగా సేవలు...

లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహొన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

# పెద్దిరెడ్డి కుటుంబం ఒక ఆటవిక సామ్రాజ్యాన్ని... నిర్మించుకుంది: వర్ల రామయ్య

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్య ప్రెస్ మీట్

### పెద్దిరెడ్డి కుటుంబం రాష్ట్రంలో ఒక మాఫియాలా తయారైందని విమర్శలు

### అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారని వెల్లడి




అమరావతి, : పెద్దిరెడ్డి కుటుం బం రాష్ట్రంలో ఒక మాఫియాలా తయారై... ఒక ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు వర్ల రామయ్య మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో తన అక్రమ సంపాదనతో జగన్ ను పడగొట్టి తాను ముఖ్యమంత్రి కావాలని కూడా పెద్దిరెడ్డి అనేకసార్లు ప్రయత్నించారని ఆరోపించారు. పెద్దిరెడ్డి కుటుంబం అధికారాన్ని గుప్పెట్లో పెట్టుకొని... గనులు, ఖనిజం, ఇసుక, ప్రభుత్వ స్థలాలు, పేదల, అటవీ భూములు, ఎర్రచందనం, యధేచ్ఛగా దోచుకున్నారని అన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే సామ, దాన, భేద, దండోపాయాలు ఉపయోగించి నోరు మూయించేవారని తెలిపారు. అధికారులు కూడా వీరి చేష్టలు చూసీ చూడనట్లు ఉండాల్సిందేనని, ఎదురుతిరిగితే తిప్పలు తప్పవని వివరించారు. పెద్దిరెడ్డి 238 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించాడంటే... అటవీ చట్టం ఇతనికి ఎన్ని జీవిత శిక్షలు వేయొచ్చో చెప్పాలి. గనుల శాఖలో 400 మందికి ప్రైవేటుగా ఉద్యోగాలిచ్చాడంటే ఈ పెద్దిరెడ్డి ఎంతటి ఘనాపాటో అర్థం చేసుకోవచ్చు. పెద్దిరెడ్డి ప్రెస్ లో తాను తప్పు చేయలేదని ఎప్పుడూ చెప్పలేదుగానీ... నన్నెవరూ ఏమీ చేయలేరని మాత్రం పదే పదే చెప్పేవాడు. పెద్దిరెడ్డి పాపాల్లో జగన్ కు భాగముండబట్టే ఇతని అవినీతి సామ్రాజ్యాన్ని జగన్ ఏనాడూ ప్రశ్నించలేదు. చంద్రబాబు పుంగనూరు వెళతానంటే.. నా పుంగనూరులో అడుగుపెట్టడానికి వీల్లేదని నిరోధించిన అరాచకవాది ఈ పెద్దిరెడ్డి. గనులేమో పెద్దిరెడ్డి, అటవీశాఖ పెద్దిరెడ్డి శ్రీమతికి, మద్యం అవినాష్ రెడ్డికి, ఎర్రచందనం పెద్దిరెడ్డి తమ్ముడు ద్వారకనాథ్ రెడ్డికి... ఇలా పంచుకుని రాష్ట్రాన్ని కొల్లగొట్టారు. అనేక ఎకరాల అటవీ భూములను కొల్లగొడుతుంటే అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. అటవీశాఖ అధికారులు ఇప్పుడైనా రంగంలోకి దిగాలి. విజిలెన్స్ రిపోర్టును బేస్ చేసుకొని రంగంలోకి దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేం డిమాండ్ చేస్తున్నాం. రాక్షస సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న పెద్దిరెడ్డిపై వెంటనే ఫారెస్టు యాక్టు కింద కేసు రిజిష్టర్ చేయాలి. పెద్దిరెడ్డి కుంటుంబం విదేశాలకు పారిపోయే అవకాశముంది, కావున ఆ నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారి పాస్ పోర్టులు స్వాధీనం చేసుకోవాలి. ఫారెస్టు యాక్టుల నుంచి తప్పించుకోవడం అంత సులభం కాదు, నాన్ బెయిలబుల్ యాక్టులున్నాయి. ఈ దుర్మార్గులకు ఆ సెక్షన్లు ఆపాదించాలి. పెద్దిరెడ్డి వెయ్యి తప్పులు పూర్తయ్యాయి... కావున దండన తప్పదు. పెద్దిరెడ్డిపై ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుంది. పెద్దిరెడ్డి పనైపోయింది, ఇక కోరలు పీకిన పాములాంటివాడు. పుంగనూరు ప్రాంతంలోని రెవెన్యూ, పోలీసు, ఫారెస్టు శాఖల అధికారులు పెద్దిరెడ్డి తప్పులను వెలికితీయడంలో నిమగ్నమవ్వాలి. వారిని అరెస్టు చేసి జ్యుడిషియల్ ఎంక్వైరీకి పంపాలి. ఇక్కడ ప్రెస్ లో మాట్లాడుతుంటే, పెద్దిరెడ్డి మీద ఫిర్యాదు ఇవ్వడానికి పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ ముందు పెద్దిరెడ్డి బాధితులు క్యూ కట్టారు. పెద్దిరెడ్డి కుటుంబ అవినీతిపై వెంటనే ఈడి, ఐటీ శాఖాధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టాలి. పెద్దిరెడ్డి కుటుంబం తమ విలాసాలకు కట్టుకున్న భవంతులపై కూడా విచారణ జరపాలి. తప్పకుండా ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి. పెద్దిరెడ్డి పదేళ్ల క్రితం స్కూటర్ పై తిరిగేవాడని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం చెప్పాడు. ఆర్థికంగా ఇంత ఎత్తుకు ఎలా ఎదగగలిగారో ప్రజలకు తెలియజేయాలి. అటవీ భూములను కొల్లగొట్టి ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వీరికి శిక్ష పడాలి" అని పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

## ఒక్కో రైతుకు ప్రభుత్వం...

రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు.

**రుణమాఫీ గురించి**... ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**రాజకీయ సన్యాసం ...**కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

**కురుక్షేత్ర యుద్ధం...** రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, "రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని "దుర్యోధనుడు"గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే...



అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

## విద్యార్థుల్లో...

చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఢిల్లీలోని సుందరవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఏటా ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తుంటారు. అయితే ఈ సారి 36 మంది విద్యార్థులను సందర్ నర్సరీకి తీసుకెళ్లి ముచ్చటించారు. పరీక్షల్లో ఒత్తిడి సహా అనేక సమస్యలపై వారితో సంభాషించారు. ఒత్తిడికి లోనుకాకుండా చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. పరీక్షలే సర్వస్వం అనే భావతనతో జీవించకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన పాఠశాల జీవితంలోని క్షణాలను విద్యార్థులతో పంచుకున్నారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు కూడా మోదీ సమాధానాలిచ్చారు.

## జగన్ పిటిషన్ పై...

వెళితే... సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లో తనకు 51.01 వాటా ఉందని జగన్ పిటిషన్ లో పేర్కొన్నారు. భవిష్యత్తులో షర్మిలకు షేర్లను బదిలీ చేసేలా 2019 ఆగస్ట్ 31న ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. అయితే తనకు తెలియకుండానే, బదిలీ ఫారాలు, డాక్యుమెంట్లు, సంతకాలు లేకుండానే షేర్లను బదిలీ చేసుకున్నారని చెప్పారు. ఇది కంపెనీ చట్టానికి విరుద్ధమని చెప్పారు. షేర్ల బదిలీని రద్దు చేసి తమ పేరిట ఉన్న 51.01 శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని ట్రైబ్యునల్ ను కోరారు.

## దురదృష్టకరమైన ఘటన...

ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## దేశంలోనే అతి పెద్ద స్కామ్...

ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా మార్గదర్శి వసూళ్లు చేసిందని చెప్పారు. డిపాజిటర్లకు న్యాయం జరగాలని అన్నారు. విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించవద్దని విన్నవించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వాల్తేర్ డివిజన్ ను విశాఖ జోన్ లోనే ఉంచాలని కోరారు.

## హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ...

ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : సీఎం



రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌కు ఫోన్ చేశారు. రంగరాజన్‌పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ దాడిని రాజకీయ పార్టీలు, నాయకులు ఖండించారు. ఈ దాడి ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్పందించారు. అర్చకుడు రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. రంగరాజన్... నమస్తే సర్, నమస్తే అనగానే... ముఖ్యమంత్రి "నమస్తే అయ్యగారూ" అని పలకరించారు. ఇలాంటి ఘటన జరిగినప్పుడు చెప్పాల్సింది కదా అని ముఖ్యమంత్రి అడగగా... మీరు ఉన్నారు, పోలీసు వ్య వస్థ బాగా పనిచేస్తోందని రంగరాజన్ అన్నారు. పోలీసులు బాగా స్పందిం చారని కితాబునిచ్చారు. మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యేకు కూడా సూచన చేశానన్నారు. ఒకసారి వీలు చూసుకొని చిలుకూరు బాలాజీ ఆలయానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సహకారం అవసరమైతే తమకు చెప్పాలని ఆయన అన్నారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ....
## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం...




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకొని నులిపురుగులు కడుపులో ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆల్బెండజోల్ మాత్రల వాడకంపై ఉన్న అపోహలను తొలగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డా. సి. రాజ్యలక్ష్మి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ అబాకస్ పోటీల్లో ....
## పురం విద్యార్థుల ప్రతిభ.




హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: స్థానిక పట్టణంలోని డిబి కాలనీలోని అబాకస్ కిడ్స్ కాన్సెప్ట్ సెంటర్ విద్యార్థులు జాతీయ లెవల్ అబాకస్ విద్యలో మంచి ప్రతిభను ప్రదర్శించారు.దేశ నలుమూలల నుండి అనేక మంది ఈ పోటీలకు హాజరైయ్యారు. ఈ జాతీయ పోటీలు ఆదివారం బెంగళూరు నగరం జేపీ నగర్ వెట్ 1 గ్రేడ్ కళాశాల నందు 31 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అందులో పరిగి వ్యసాయ అధికారిణి యస్. విజయ భారతి తనయుడు యల్.ఆర్.జి పబ్లిక్ పాఠశాల 3 వ తరగతి విద్యార్థి యల్.యం. లిషన్ రాజ్ తో పాటు 25 మంది ఉత్తమ ప్రతిభ కనబరచి




బహుమతులు సాధించారు. ఈ సందర్భంలో పోటీల నిర్వాహకులు సెంటర్ ప్రతినిధి కిడ్స్ కాన్సెప్ట్ నిర్వాహకురాలు కె.వి.శృతి రెచల్ ను బెస్ట్ ఫ్రాంచిస్ అవార్డుతో సత్కరించారు. అదే విధంగా విద్యార్థులకు అభినందనలతో ధృవ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాద్యాయులు,పోటీల నిర్వాహకులు తది తరులు పాల్గోన్నారు.


## విద్యార్థులు శుభ్రతతో పాటు....
## ఆరోగ్యవంతంగా జీవించాలి..
### మోహన్ మురళి



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: విద్యార్థులు శుభ్రత తో పాటు ఆరోగ్య వంతంగా జీవించాలని ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన్ మురళి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరిమాకుల పల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అందరూ విద్యార్థులకు డి వార్మింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళి, తాసిల్దారు లోకనాథ్ పిళ్ళై,ఎంఈఓ సబర్మతి డాక్టర్ గిరి,డాక్టర్ బాలసుబ్ర మణ్యం ఉపాధ్యాయులు పద్మశ్రీ పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయానికి .......
## పుస్తకాల వితరణ

కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: పులిచెర్ల శాఖా గ్రంథాలయానికి సదుం మండల వాసి శ్రీ వారణాసి జయకుమార్ రెడ్డి గారు ఇంగ్లీష్ నవలలు, ఇతర విలువైన పుస్తకాలను విరాళంగా అందజేశారు. పులిచెర్ల గ్రంథాలయం ఆవరణంలో ఉన్న పాఠశాలలో ఉన్నత చదువులు చదివిన గుర్తు తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని పులిచెర్ల మండల గ్రంథాలయ పుస్తక పాఠకులకు వితరణ అందజేశారు. వితరణ గా అందజేసిన పుస్తకాలను బి .వి. రెడ్డి బంగ్లాలో పనిచేయు గోపి వర అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి అమరనాథ్, సహాయకురాలు రజియా , పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ పై అవగాహనా సదస్సు....





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర బడ్జెట్ 2025 పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు రిసోర్స్ పర్సన్ గా పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకనామిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఆర్. రుక్మిణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ బడ్జెట్ కు సంబంధించిన అవగాహనను ప్రతి ఒక్కరూ పెంచుకోవాలని తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ డా. ఆర్. రుక్మిణి బడ్జెట్ కు సంబంధించిన పూర్వాపరాలు తెలియజేయడంతో పాటు 2025 బడ్జెట్ విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఒక వ్యక్తి గాని, ఒక సంస్థ గాని లేదా ఒక దేశం గానీ వార్షిక ఆర్థిక ప్రణాళికను సక్రమంగా చేసుకోలేకపోతే వచ్చే పర్యవసనాలు గురించి తెలియజేశారు. బడ్జెట్లో పన్నుల యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డా. సి. రాజ్యలక్ష్మి, అధ్యాపకులు డా. చిరంజీవి, ఎంకే శ్రీనివాసులు, కే నాగరాజు, వెంకటాచలం, సి శ్రీనివాసులు , వి. సుబ్రహ్మణ్యం, బిపీ సుబ్రహ్మణ్యం, సాలమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తులసినాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: బిజెపి సీనియర్ నాయకుడు తులసి నాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. తులసినాద్ గత రెండు దశాబ్దాల నుండి బిజెపి సీనియర్ నాయకుడు గా కుప్పంలో కొనసాగుతున్నారు. పార్టీ రాష్ట్ర, కేంద్ర నాయకత్వాల ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో తొలినుంచి బిజెపిలో కీలక పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి కొనసాగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ల కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి లోని పార్టీలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో బిజెపిలో అత్యంత సీనియర్గా ఉన్న తులసి నాద్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగిస్తే సమర్థవంతంగా విధులు నిర్వహించి రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పదవుల



ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో తులసి నాథ్ కు మార్కెట్ కమిటీ ఇవ్వాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తుంది అని కుప్పంలో చర్చ జరుగుతోంది.

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను....
# సీఎంకి అందజేసిన ఎమ్మెల్యే, ఈఓ





శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా జరుగు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మహాశివరాత్రి బహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి బాపి రెడ్డి,దేవస్థానం డిప్యూటీవో ఎన్. ఆర్ కృష్ణారెడ్డి,మర్యాద పూర్వకంగా అందజేయడం జరిగినది. దేవస్థాన వేద పండితులు వారిచే శ్రీ స్వామి అమ్మ వార్ల శేష వస్త్రములను తీర్థప్రసాదాలను,ఆశీర్వచనములను అందించడం జరిగినది. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరుగు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవ వైభవంగా నిర్వహించాలని భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ,ఆలయ ఈవో సూచించిన ముఖ్యమంత్రి వర్యులు. ముఖ్య మంత్రి వారికి శ్రీకాళహస్తి శాసనస భ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,దేవస్థాన కార్యనిర్వహణాధికారి బాపి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవ స్థాన కార్యనిర్వహణాధికారి బాపి రెడ్డి,దేవస్థానం డిప్యూటీవో ఎన్. ఆర్ కృష్ణారెడ్డి, దేవస్థాన వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ముదరం దొడ్డి దళితులపై....
# దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10 : వి.కోట మండలం ముదరం దొడ్డి దళితులపై దాడి చేసి గాయపరిచిన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం పలమనేరు పట్టణంలో గల మానవ హక్కుల కార్యాలయం నందు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సంఘటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివి మునిరత్నం మాట్లాడుతూ ముదరం దొడ్డి దళితుడైన మునుస్వామి భూమిని కాజేయాలనే దురుద్దేశంతో గోపాల్ రెడ్డి, రామి రెడ్డి వర్గీయులు మునుస్వామి కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం దుర్మార్గమన్నారు. రోజురోజుకు దళితులపై పెత్తందారులు విరుచుకుపడి దాడులు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందులో పని చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఎన్నికల అప్పుడు దళిత వర్గాలు తమ బంధువులు అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లు అంటూ ప్రగల్బాలు చెప్పి గద్దె ఎక్కిన తర్వాత అలాంటి వారిపై దాడి చేస్తుంటే ఓట్లు వేసి గెలిపించిన పాలకులు చట్టసభల్లో మాట్లాడలేకపోవడం అన్యాయమన్నారు. అంబేద్కర్ రచించిన రిజర్వేషన్ ప్రకారం గెలుపొందిన దళిత ప్రజా ప్రతినిధులు వారి నియోజకవర్గాల్లో దళితులపై దాడి , హత్యలు



చేస్తుంటే బాధితులను పరామర్శించి, పలకరించలేని చేతగాని వారుగా చరిత్రహీనులవుతున్నారని విమర్శించారు. అదే విధంగా ముదరందొడ్డి మునస్వామి కుటుంబ సభ్యులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని, ఈ విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, భూదేవి, మునెమ్మ, ఆనంద్, రామాంజులు, శ్రీనివాసులు, నాగార్జున, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆరోగ్య మందిర్ ఎన్ క్యూ ఏ ఎస్ జూమ్ ద్వారా పరిశీలన

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం 1 లో సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పై న్యూఢిల్లీ నుంచి ఆరోగ్యశాఖ ఎన్ క్యూ ఏ ఎస్ అధికారులు ఆనంది బిష్ట్.. వినోద్ పర్మార్ జూమ్ మీటింగ్ ద్వారా పరిశీలన చేశారు. ఎన్ క్యూ ఏ ఎస్ విధానం మేరకు రోగికి అందుతున్న సేవలు. చికిత్స విధానం. వైద్య పరికరాలు. ఆరోగ్య పరిసరాలు. రోగికి కల్పిస్తున్న వసతులపై తెలుసుకున్నారు. ఈ విధానంలో 70% సాధిస్తే ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వారా ఎన్ క్యూ ఏ ఎస్ సర్టిఫికెట్ అందజేస్తారు తద్వారా కేంద్ర నిధులు ఆసుపత్రి అభివృద్ధికి 75%. సిబ్బంది మోటివేషన్ కు 25 శాతం నిధులు మంజూరు



అవుతాయి తద్వారా వైద్య సేవలు మరింత నాణ్యంగా అందించేందుకు వీలవుతుంది జిల్లా ఆరోగ్యశాఖ క్వాలిటీ మేనేజర్ దివ్య దీప్తి పండిట్ మెంటార్ గా అన్ని విషయాలు పరిశీలించారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి జానకి రావు సిహెచ్ఓ శారద. ఏఎన్ఎం షబానా. ఆశా కార్యకర్తలు జయలక్ష్మి. జిజియా భాయ్. కల్పన తదితరులు పాల్గొన్నారు.


## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ను ......
## సన్మానించిన హ్యూమన్ రైట్ ప్రతినిధులు



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ను సన్మానించిన రాష్ట్ర హ్యూమన్ రైట్ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర హ్యూమన్ రైట్ అధ్యక్షులు ఎస్ కే మస్తాన్ సాహెబ్, హ్యూమన్ రైట్ ప్రతినిధులు విష్ణుకాంత్, రజనీకుమార్, టిఎంటీ మస్తాన్, ఎస్ కే నయీమ్, ఎస్ కే రిజ్వానా,ఏ. లక్ష్మమ్మ, ఎస్ కే అక్తమీ అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి కి ....
## విశేష పూజలు

కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ ప్రసన్న చంద్ర మౌళీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం



అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర రావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి కి ........
## మాఘమాస ప్రత్యేక పూజలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో మాఘ త్రయోదశి ప్రయత్నం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం, సమర్పించి మహా మంగళహారతి గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కురపల్లె వాస్తవ్యులు శంకరయ్య కుటుంబ సభ్యులు నామకరణము నిర్వహించి, స్వామివారికి కుటుంబ సమేతంగా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## మైనారిటీ నాయకున్ని .....
## పరామర్శించిన ఎమ్మెల్యే



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: పలమనేర్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుని స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షుడు బావాజాన్ ఈనెల 4వ తేదీన బేలుపల్లి లో పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై పట్టణానికి వస్తుండగా కొలమాసనపల్లి సమీపంలో మరొక ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బావాజాన్ తీవ్రంగా గాయపడ్డాడు. చిత్తూరు ఆసుపత్రిలో చికిత్సల అనంతరం డిస్చార్జ్ కావడంతో స్థానిక టిడిపి నేతలతో కలిసి ఆయన బావాజాన్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాంద్ భాషా, నాయకులు శ్రీధర్, జగ తదితరులున్నారు.

## 12 వ వార్డులో విద్యార్థులకు .....
## క్రిమి పురుగుల నివారణ మందులు.

హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: స్థానిక మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీ - 2 లో 12 వ వార్డు కౌన్సిలర్ రహమాత్ బీ చేతుల మీదుగా సోమవారం అంగన్వాడి పిల్లలకు మరియు ఉర్దూ పాఠశాల విద్యార్థులకు క్రిమి పురుగుల నివారణ మందులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహమత్ బీ , పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు, సచివాలయం ఏ.యన్. యం లు, విద్యార్థులు వార్డు ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నియంత్రణ మందులను పాడి రైతులకు పంపిణీ చేసిన..... మండల పశువైద్యాధికారిణి డాక్టర్ శ్రీవిద్య



విర్బక్ కంపెనీ ఆధ్వర్యంలో పాడి రైతులకు డి వార్మింగ్ మందులు పంపిణీ

ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు మండల పశు వైద్య కార్యాలయంలో జాతీయ డి వామింగ్ దినోత్సవం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విర్బాక్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పాడిఆవులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పాడి ఆవులు కలుషితమైన నీరు మేత ద్వారా కడుపులోకి పురుగులు చేరి పోషకాలను అందకుండా చేస్తున్నాయని అన్నారు. నులిపురుగుల నివారణ మందులు పాడి ఆవులకు వేయడంతో పాల ఉత్పత్తి బాగా పెరిగి ఆవు ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. విర్భక్ కంపెనీ ఆధ్వర్యంలో పాడి రైతులకు డి వార్మింగ్ మందును అందించామని అన్నారు. అనంతరం పాడి రైతులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విర్బక్ కంపెనీ నరసింహ, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో గెలుపు ఓటమి సహజం...



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: ఎన్నికలలో గెలవడం ఓడడం సర్వ సహజమని, అయితే ఓడినవారు గెలిచిన వారి వద్ద డబ్బు తీసుకున్నారని ప్రచారం చేయడం బాధాకరమంటూ టిడిపి సీనియర్ నాయకులు గోపీనాథ్, డాక్టర్ సుధీర్ లు అన్నారు. కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా గోపీనాథ్ మాట్లాడుతూ వైసిపి హయాములో కుప్పం పురపాలక సంఘం ఎన్నికలు జరిగిన సందర్భంగా 16వ వార్డు పరిధిలో డాక్టర్ సుధీర్ వైసిపి చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని, ఆ పరిస్థితులలో పార్టీ అధినేత ఆదేశానుసారం టిడిపి తరఫున తన కుమారుడు హర్ష ధర్మతేజను పోటీకి నిలబెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో డాక్టర్ సుధీర్ గెలుపొంది, వైసిపి తరుపున మున్సిపల్ చైర్మన్గా కొనసాగిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. టిడిపి తరఫున తన కుమారుడిని పోటీ చేయించిన తను వైసిపి అభ్యర్థి వద్ద పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుని ఓటమి పాలైనట్టు ప్రచారం జరగడం బాధాకరమన్నారు. 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్న తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి కొంతమంది నాయకులు పని కట్టుకొని తనపై తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. అనంతరం డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ తాను కుప్పం వచ్చిన నాటి నుండి గోపీనాథ్ తో సత్సంబంధాలు ఉన్నాయని, తమ ఇద్దరి మధ్యన మంచి స్నేహ సంబంధం ఉందన్నారు. అయితే గత మునిసిపల్ ఎన్నికలలో తాలు ఎవ్వరికి డబ్బు ఇచ్చి గెలవలేదని, అప్పటి అధికారి పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే పట్టణం అభివృద్ధి చెందుతున్న ఆలోచనతో, వైద్యుడిగా ప్రజలతో తనకు ఉన్న సత్సంబంధాలతో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించడం జరిగిందన్నారు. అంతేకానీ డబ్బు ఎరచూపి తాను గెలవలేదని, అలాంటి అవసరం తనకు లేదని అన్నారు.

## శుభ కార్యక్రమాలలో పాల్గొన్న..... చౌళూరు మధుమతి రెడ్డి.

హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: స్థానిక మండలం చౌళూరు గ్రామం నందు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి వర్గానికి చెందిన బొమ్మన్నగారి రాజేష్ వారి తమ్ముడు సురేష్,లత ఆహ్వానం మేరకు శ్రీమంతం కార్యక్రమానికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డిహాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో తిమ్మారెడ్డి,జేసీబీ కిట్టప్ప,వాసు, తుమకుంట మంజు,వైయస్ ఆర్ సిపి యువకులు, గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.



# పోలీసులు హెచ్చరించిన మారని వడ్డీ ఫైనాన్స్ నిర్వాహకుల ఆగడాలు

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 10: అప్పుల బాధతోనే గంటాఊర్లో 3 మంది ప్రాణాలు విడిచిన వైనం మూడు నెలల క్రితమే ఫైనాన్స్, వడ్డీ వ్యాపారులను హెచ్చరించిన సీఐ నరసింహారాజు అప్పుల ఊబిలో గంటాఊరు కాలనీవాసులు అప్పుల బాధతో మరో 5వ ప్రాణం ఎవరిది?

పలమనేరు: పలమనేర్ పట్టణంలో అధిక వడ్డీలు, ఫైనాన్స్ కంపెనీలపై మూడు నెలల క్రితమే హెచ్చరించిన చిత్తూరు ఎక్స్ప్రెస్ దినపత్రిక. అక్రమ వడ్డి వ్యాపారులకు, ఫైనాన్స్ కంపెనీలకు ఇదే నా హెచ్చరిక లైసెన్సు లేని వారు వ్యాపారం నిర్వహించరాదని, అప్పుల పేరిట అధిక వడ్డీలు వసూలు చేస్తున్న, లైసెన్సు లేని చిట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్న, ఇంటి పత్రాల పైన, చెక్ బండ్ల పైన అప్పులిచ్చి హింసిస్తున్న అక్రమ వ్యాపారస్తులకు ఇదే నా హెచ్చరిక అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన అదిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పలమనేరు సిఐ నరసింహారాజు గత మూడు నెలల ముందు పత్రికా విలేకరుల సమావేశంలో వడ్డీ, ఫైనాన్స్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరెన్ని చెబితే మాకేంటి అంటూ పోలీసుల మాటలను కూడా లెక్కచేయకుండా ఫైనాన్స్, అక్రమ వడ్డీ వ్యాపారం పేరిట గంటాఊర్లో ఒక నిండు ప్రాణాన్ని బలి తిసుకున్నాయి. వివరాల్లోకి వెళితే గత మూడు రోజుల ముందు పలమనేర్ మున్సిపాలిటీ గంటావురు కాలనీ కి చెందిన లారీ డ్రైవర్ షౌకత్ అలీ (41) అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు కారకులు ఎవరు. పలుమార్లు పోలీసులు ఎన్ని మార్లు హెచ్చరించిన మారని అక్రమ వడ్డీ, ఫైనాన్స్ కంపెనీలదా? లేక నామ్ కె వాస్తు హెచ్చరిస్తున్న పోలీసులదా?. గత ఎనిమిది నెలల కాల వ్యవధిలోనే గంటాఊరు కాలనీలో అప్పుల బాధలతో ముగ్గురు ప్రాణాలు విడిచారు. అప్పులు ఇచ్చినవారు వడ్డీ తీసుకొనుటకు ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారు. అప్పుల బాధతో గంటాఊర్లో ఇద్దరు మృతి చెందిన సంఘటనపై పలు పత్రికలలో వార్త కథనాలు ప్రచురణ కావడం జరిగింది. అయినా కూడా మేము తగ్గేదే లేదంటూ ఫైనాన్స్, అక్రమ వడ్డీ వ్యాపారాలు జోరుగా సాగుతూనే ఉన్నాయి. అధిక వడ్డీల పై ప్రచురణ అయిన వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఉంటే ఇప్పుడు మరొక ప్రాణం బలి అయి ఉండేది కాదు. అప్పుల బాధతో గతంలో ఇద్దరు మృతి చెందిన వారి సమీప బంధువులు కానీ, మిత్రులు కానీ ఎవరు కూడా పోలీసులను



అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులకు

సిఐ నరసింహరాజు హెచ్చరిక.

సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.

ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకులో బడి ఫైనాన్స్ నిర్వహించాలి.

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, నవంబర్09:

పలమనేరు పట్టణంలోఅనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించినా, అధిక వడ్డీలతో సామా న్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని సిఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ నరసింహారాజు మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసు కొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారు లపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు తమ కున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవస రంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లిం చలేక ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దు అని సిఐ కోరారు. ప్రభుత్వ అనుమ తితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయి న అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,డయల్100 కు ఫిర్యాదు చేయాలని సిఐ కోరారు. సమా చారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేసినా, ఇళ్లకు సంబంధించి షాప్‌లకు సంబంధించి భూమికి సంబంధించి,పత్రాలు పెట్టుకుని, వారి వద్ద నుంచి అధిక వడ్డీ వసూలు చేసి వారిని హింసించినా, వీటి పైన ఫిర్యాదు వస్తేచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆశ్రయించకపోవడంతో అక్రమ వడ్డీ వ్యాపారం వెలుగులోకి రాలేదు. ప్రతి మగవాని విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందన్న సామెత ఈ మహిళకే దక్కుతుంది. తన భర్త మరణానికి కారకులైన ఏ ఒక్కరిని వదలను అంటూ పోలీసులను ఆశ్రయించి ఫైనాన్స్, అక్రమ వడ్డీ వ్యాపారుల పై పలమనేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. న్యాయానికి అన్యాయానికి జరుగుతున్న ఈ పోరాటంలో గెలుపు ఎవరిని వరిస్తుందో నీగ్గ తేల్చాల్సింది పోలీసులే. ఏది ఏమైనా తన భర్త మరణానికి కారకులైన వారికి శిక్షపడేలా పోరాటం చేస్తున్న బాధిత మహిళకు న్యాయం జరగాలని కోరుకుంటున్నారు పలమనేర్ పట్టణ ప్రజలు. మరి పోలీసులు ఫైనాన్స్, అక్రమ వడ్డీ వ్యాపారులకు న్యాయం చేస్తారా లేక భర్తను కోల్పోయి వీదీనపడ్డ బాధిత మహిళకు న్యాయం చేస్తారా వేచి చూడాలి.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాల పంపిణి

### నులిపురుగుల నివారణ మాత్రలు అందజేత

### విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని హితవు

పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 10: పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా పలువురు విద్యా ర్థులకు ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కులం పాఠశాలలలో ఈ కార్యక్రమం సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడు తూ.... విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ పెట్టగలరని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను చేపడు తున్నాయన్నారు. అందులో భాగంగా కంటిచూపు సమస్యలను పరిష్కరించేం దుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ వాడ కంతో కంటి చూపును త్వరగా కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచిం చారు. అనంతరం కంటి చూపు సమస్య లతో బాధపడుతున్న పలువురు విద్యార్థి నిలకు ఆయన కంటి అద్దాలను పంపిణీ చేశారు. నులిపురుగు నివారణ మాత్రల పంపిణి నులిపురుగు నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని నులి పురుగు నివారణ మాత్రలైన ఆల్బెండజోల్ టాబ్లె ట్లను ఈ సందర్భంగా ఆయన విద్యార్థి నీలకు పంపిణీ చేశారు. అంతకుముందు నులిపురుగులతో తలెత్తే ఆరోగ్య సమస్య లపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక విద్యార్థిని తప్పని సరిగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను తీసుకో వాలని ఎమ్మెల్యే విద్యార్థులకు



తెలియ జేశారు. ఈ కార్యక్రమాలలో పలమనేర్ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ అర్పిత, ఎంఈఓ బాలసుబ్రమణ్యం, బాలిగోన్నత పాఠశాల హెచ్ఎం లత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, పీ.ఎం.ఓ.ఓ మధు,ఎం.పి. హెచ్. ఈ.ఓ జయశంకర్ మరియు టీడీపీ నాయకులు ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, చాంద్ బాషా,శ్రీధర్, కిరణ్, బీ ఆర్ సీ కుమార్, సుధాకర్, శంకరప్ప తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి విధులకు హాజరైన పీలేరు ప్రభుత్వ వైద్యశాల....

## సెక్యూరిటీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: అన్నమయ్య జిల్లా పీలేరు మద్యం సేవించి విధులకు హాజరైన పీలేరు ప్రభుత్వ వైద్యశాల సెక్యూరిటీ పై అదేవిధంగా సెక్యూరిటీకి వత్తాసు పలుకుతున్న డ్యూటీ డాక్టర్ మరియు సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ వైద్యశాల పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ కువినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల పీలేరులో సెక్యూరిటీ గార్డు విధుల్లో ఉండాల్సిన సమయంలో మద్యం సేవించి హాజరైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇది అత్యంత బాధాకరమైన విషయం అని ఒక వైపు రోగుల ప్రాణాలను రక్షించాల్సిన హాస్పిటల్లో భద్రతా సిబ్బంది ఇలా ప్రవర్తించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఇందులో మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సదరు సెక్యూరిటీ తాగి విధుల్లో ఉన్నా, డ్యూటీ డాక్టర్ మరియు కొంతమంది సిబ్బంది అతనికి మద్దతు తెలిపారు. ఇది హాస్పిటల్లో నిబద్ధత లేకపోవడాన్ని మరియు శ్రమశక్తిని నిర్లక్ష్యం చేయడాన్ని సూచిస్తుంది. ఇలాంటి నిర్లక్ష్య చర్యలు రోగుల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పుగా మారతాయి హెచ్చరించారు. కాబట్టి, విధులకు తగిన గౌరవం లేకుండా వ్యవహరించిన సెక్యూరిటీ గార్డు, అలాగే అతనికి మద్దతు తెలిపిన డ్యూటీ డాక్టర్ మరియు ఇతర సిబ్బందిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా,హాస్పిటల్లో క్రమశిక్షణ పెంపొందించేందుకు కఠినమైన నిబంధనలను అమలు చేయాలని పత్రిక ముఖంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు. సిబ్బంది తీరు మారకపోతే భవిష్యత్తులో ముఖ్యమంత్రి మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, నాయకులు ఇమ్రాన్,యశ్వంత్, సురేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ "పరీక్షా పే చర్చా" చర్చ కార్యక్రమం

### వీక్షించిన శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు

పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: అన్నమయ్య జిల్లా పీలేరు పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలోని సుందరవనంలో నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని పీలేరు శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గుణలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమ వారం ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గుణలక్ష్మి మాట్లాడుతూ, "ఈరోజు మా విద్యార్థులు పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని వీక్షించారు. ఇది వారికి ఎంతో ఉపయోగ కరంగా అనిపించింది. పరీక్షల సమయంలో వచ్చే అనుమానాలు, ఒత్తిడిని ఎలా ఎదు ర్కొవాలనే అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో స్పష్టంగా, సోదాహరణంగా వివరించారు. విద్యార్థులకు పలు ముఖ్య మైన విషయాలు కూడా బోధించారు. ప్రధానంగా, ఒత్తిడిని పట్టించుకోవడం కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, కంటినిండా నిద్రపోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ప్రధానమంత్రి సూచించా రు. మా శ్రీ భువన విద్యాలయ విద్యార్థు లకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజన కరంగా అనిపించిందని, వారిలో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించిందని మేము సంతోషి స్తున్నాం," అని శ్రీమతి గుణ లక్ష్మి అన్నారు.



## విద్యార్థులకు అవగాహన సదస్సు.





హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: స్థానిక మండలపరిధిలోని సువర్ణ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఈడిగ ప్యాలెస్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లైఫ్ అండ్ బిజినెస్ కోచ్ ఆధ్వర్యంలో సక్సేస్ 2.0 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం నింపి వారు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఉండాలని, రాబోయే పరీక్షలను విశ్వాసంతో ఎదుర్కోవాలని పిల్లలను ఉత్తేజితులను చేస్తూ మాట్లాడ డం జరిగింది. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి విద్యాసంస్థల చైర్మన్ నీలకంఠా రెడ్డి, సెక్రెటరీ అనిల్, డైరెక్టర్ పూజితా రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడ కార్యాలయంలో ALEAP శిక్షణా తరగతులు ప్రారంభించిన .... కడా పీడీ వికాస్ మర్మత్,





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: కుప్పం పట్టణంలోని కడా కార్యాలయంలో సోమవారం ఐదు రోజుల పాటు ఉపాధి వ్యాప్తి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కడా, డిఆర్ డి ఎ, మెప్మా , ఏపీ ఎస్ ఎస్ డి సి సమన్వయంతో ఐదు రోజులపాటూ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో కడా పీడీ వికాస్ మర్మత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం,టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేశ్ బాబు,డాక్టర్ వెంకటేష్, మహిళా నాయకురాళ్లు అనసూయమ్మ, భాగ్యలక్ష్మి త్రిలోక్ లతో కలిసి కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపల్ సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న ..... ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10: కుప్పం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం సోమవారం రోజు కుప్పం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కుప్పం మున్సిపల్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఏపీఎస్ఆర్టీసీ ఉపఅధ్యక్షులు పీఎస్ మునిరత్నం ప్రసంగిస్తూ జన నాయకుడు' పోర్టల్ ను పార్టీ కార్యాలయంలో ప్రజలు ఇచ్చే అర్జీలను నమోదు చేసుకుని నిర్దిష్ట సమయంలో పరిష్కారం చూపేందుకు పటిష్టమైన బృందాన్ని ఏర్పాటు చేసిన మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు . ప్రభుత్వపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను పరిశీలించి పరిష్కరించే వ్యవస్థ ఏర్పాటు చేసి ఈ జన నాయకుడు పోర్టల్ ని ప్రజల్లోకి, ఇంటింటికి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, మాజీ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్,రాష్ట్ర స్థాయి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జి లు, కౌన్సిలర్ లు,యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు,వార్డు అధ్యక్షులు , అనుబంధ కమిటి సభ్యులు, కార్యకర్తలు,తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036